క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

కీసర: నాగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అహ్మద్‌గూడ (బండ్లగూడ) ఫీడర్ 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్టకొమ్మల తొలగింపు పనుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని ఆర్‌జీకే కాలనీ, హరిదాస్‌పల్లి, అహ్మద్‌గూడ, వీఆర్‌ఆర్‌హోమ్స్, బండ్లగూడ, శ్రీరామ్‌నగర్, గురుకుల్ స్కూల్, పల్లవి స్కూల్, భారతరత్న స్కూల్, లక్ష్మీనగర్, ప్రజయ్‌సాయిగార్డెన్, ఈడెన్ గార్డెన్, సింధూవనం, కేఎస్‌ఆర్ టౌన్‌షిప్, విరాట్‌కాలనీ, ఠాకూర్‌కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంటు ఉండదని నాగారం విద్యుత్ ఏఈ కామేశ్వర్‌రావు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల వైద్యానికి భరోసా



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న చైర్ పర్సన్ పావనీయాదవ్

ఘట్‌కేసర్: సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల వైద్యానికి ఆర్థిక భరోసా లభిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్ అన్నారు. మున్సిపాలిటీకి చెందిన రాజమణికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆమె నివాసంలో లబ్ధిదారురాలి భర్తకు బుధవారం అందజేశారు. రాజమణి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.60 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేశ్, రాధాకృష్ణ ముదిరాజ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కొర్రెముల గ్రామవాసికి..

ఘట్‌కేసర్: కొర్రెముల్ గ్రామానికి చెందిన గ్యార అశోక్‌కు మంత్రి మల్లారెడ్డి రూ.2.5 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం అందజేశారు. అనారోగ్యం కారణంగా ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి ఆయనకు చెక్కు అందజేశారు. సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, వార్డు సభ్యుడు, నాయకులు మాజీ ఉప సర్పంచ్ నాగార్జున, యాదగిరి, మాజీ సర్పంచ్ నాగరాజు, బీఆర్‌ఎస్ స్థానిక శాఖ అధ్యక్షుడు నందు తదితరులు ఉన్నారు.

మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ

జవహర్‌నగర్: జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దామల ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా జోరుక సారంగపాణి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొచ్చెర్ల వెంకటాద్రి, ఉపాధ్యక్షులుగా వేల్పుల ప్రసాద్, వయ్యా సోమయ్య, యాట సంజీవ, సురేష్, సహాయ కార్యదర్శిగా ప్రభు, రమణ, కోశాధికారి రాజు, ప్రచార కార్యదర్శిగా వినయ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కోళ్ల నాగరాజు, జీవీ. రమణ, గౌరవ సలహాదారులుగా ఆలూరి రాజశేఖర్, మాకారపు రాజ్‌కుమార్, మెట్టు వెంకన్న కొనసాగుతారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

మర్రి రాజశేఖర్‌రెడ్డికి అభినందనలు



కీసర: కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జిగా నియమితులైన మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డిని బుధవారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నేతలు అన్నంరాజు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ఎంపీఎల్ విజేతకు నగదు బహుమతి



విజేతలకు నగదు బహుమతి ప్రదానం చేస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: మర్పల్లిగూడలో నిర్వహించిన మర్పల్లిగూడ ప్రీమియర్ లీగ్-3 (ఎంపీఎల్) విజేతగా గ్రామానికి చెందిన చాంపియన్ జట్టు నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అవుషాపూర్‌లోని ఆయన నివాసంలో బుధవారం రూ.15 వేల నగదు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్, మహేందర్, ధర్మేందర్, ప్రవీణ్, వెంకటేశ్‌గౌడ్, ప్రవీణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మోదీ మాటలన్నీ అబద్ధాలే..

- మేడ్చల్ మండల ఆత్మీయ సమ్మేళనంలో
- మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మేడ్చల్‌రూరల్: రాష్ట్ర అభివృద్ధికి సహకరించకుండా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మొండిచెయ్యి చూపుతుండటమే కాకుండా ఇటీవల రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ అబద్ధాలు మాట్లాడి వెళ్లాడని బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ జిల్లా పార్టీ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం కండ్లకోయలోని నిమ్మల గార్డెన్స్‌లో పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్‌ఎస్ మేడ్చల్ మండల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మల్లారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ రాష్ట్రం గురించి అన్నీ అబద్ధాలే మాట్లాడాడన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 55 లక్షల మందికి రేషన్ పంపిణీ చేస్తుంటే.. కేసీఆర్ ప్రభుత్వం 90 లక్షల మందికి రేషన్ పంపిణీ చేస్తోందన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో నిధులు సేకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి మాత్రం నిధులు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీ, కాలేజీలు మంజూరు చేయాలని, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులకు సహకారం అందించాలని, అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరినా తొమ్మిదేళ్లలో ఎలాంటి సహకారం అందించకుండా మొండి చెయ్యి చూపారని అన్నారు.

బీజేపీ ప్రభుత్వం దేశప్రజలను మోసం చేసింది: మంత్రి మల్లారెడ్డి

మొదటిసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ దేశప్రజలంతా నా పిల్లలే అని చెబితే ప్రజలు నమ్మి మరోమారు ఆదరించారని, కానీ దేశ ప్రజలకు గోరంత మేలు చేయకుండా ఆదానీ వంటి వారికి మేలు చేసి ప్రజలను మోసం చేస్తున్నాడని మంత్రి మల్లారెడ్డి అన్నారు. దేశ ప్రజలపై పన్నులు, అధిక ధరలతో భారం మోపాడని, ప్రైవేటీకరణ పేరుతో ఆదానీ వంటి వారిని కుబేరులను చేశాడని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు స్కామ్‌లు చేశారే తప్ప అభివృద్ధి చేయలేదని, మళ్లీ ఇప్పుడు తమకు ఓట్లు వేయమని సిగ్గులేకుండా ప్రజలను అడుతున్నారని విమర్శించారు. ఇటీవల తాము ఇద్దరు వ్యక్తులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కాంగ్రెస్, బీజేపీలు వారి పార్టీలోకి రమ్మని వారిని బతిమాలుతున్నాయని, ఆ రెండు పార్టీలకు నాయకత్వం, కార్యకర్తలు లేరని వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. ఎమ్మెల్సీ వాణీదేవి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్‌యాదవ్, జిల్లా రైతు సమన్వయకర్త నందారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ దయాకర్ రెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజవిజయానంద్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున నిధులు



వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర: మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతోందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ నిధులు రూ.13.5 లక్షలతో కొత్తగా కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు రూ.4.5 కోట్ల మున్సిపల్ నిధులను కేటాయిస్తూ సమావేశంలో తీర్మానం చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలపై విద్యార్థులకు అవగాహన పెంచాలి



రాంపల్లి కేజీఆర్ కళాశాలలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

కీసర: పరిశ్రమలు, విద్యాలయాలు కలిసి పనిచేస్తే విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన పెరుగుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పి.లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రాంపల్లిలోని కేజీఆర్ కళాశాలలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు–సంతులిత అభివృద్ధికి మార్గాలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ పారిశ్రామికవేత్తల అధ్యక్షుడు కె.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీఎస్ ఐపాస్, టీహబ్, వీ హబ్‌లు రాష్ట్రంలో చిన్నపరిశ్రమలకు ఊతం ఇస్తున్నాయన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు బాసర ట్రిపుల్ ఐటీ చాన్సలర్ వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక అని, ఈ రంగానికి ఇతర దేశాల మాదిరిగా ప్రభుత్వం చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోవిందర్‌రెడ్డి, డైరెక్టర్ రమణారావు, ప్రొఫెసర్ రాములు, విజయలక్ష్మీ, రమణారావు, విజయలక్ష్మీ, వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్–83, 95, 96లోని సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు 60, 80 గజాల లేఅవుట్లు చేసి ఇళ్లను నిర్మిస్తున్నారని రెవెన్యూ, ప్రభుత్వ పాలకులు స్పందించి వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ బుధవారం మున్సిపల్‌కు చెందిన బీఆర్‌ఎస్‌నేతలు, కౌన్సిలర్లు తహసీల్దార్ గౌరీవత్సలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు స్పందించకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. దీంతో పాటు మున్సిపల్ పరిధిలో–58, 59 జీవోలను అవకాశంగా భావిస్తున్న కొందరు అక్రమార్కులు రాత్రికి రాత్రే ప్రభుత్వ, అసైన్డ్ స్థలాల్లో నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహసీల్దార్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

పోటీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి



కలెక్టరేట్ ఇన్‌వార్డులో వినతి పత్రం అందజేస్తున్న వైఎస్‌ఆర్ టీపీ నాయకులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: పోటీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ మేడ్చల్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి వారు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లాలో ప్రైవేట్ రంగంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ప్రజలకు చెప్పాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పోటీ పరీక్షల్లో ప్రభుత్వపరంగా అందుతున్న సహకారాన్ని మరింత పెంచాలన్నారు. ఉచిత శిక్షణ, ఉచిత పుస్తకాల పంపిణీ చేపట్టాలన్నారు. ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్‌ఆర్ టీపీ మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాకాల డానియేలు, ఉప్పల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కుడుముల ప్రదీప్‌రెడ్డి, నాయకులు తాడికొండ అశోక్ కుమార్, కడారి ప్రదీప్‌రెడ్డి, కవాడి ప్రకాష్, నందికొండ రాజేశ్వర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేష్ ముదిరాజ్, వినోద్ కుమార్, బొడ్డు వెంకటేశ్వరరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం

చైర్ పర్సన్ పావనీయాదవ్



కంటి వెలుగును పర్యవేక్షిస్తున్న చైర్ పర్సన్ పావనీయాదవ్

ఘట్‌కేసర్: రాష్ట్రంలో అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించిందని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 18వ వార్డులో వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్, జహంగీర్, మాజీ వార్డు సభ్యుడు దేవేందర్‌ముదిరాజ్, నర్సింగ్‌రావు, పీహెచ్‌ఎన్ విమలరెడ్డి, వైద్యులు శ్రేయ, ఆప్తమాలజిస్ట్ శిరీష, డీఈఓ సాత్విక్, విజయ, రాజేశ్వరీ, దుర్గ, మాధవి పాల్గొన్నారు.

ఉచిత పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, మేడ్చల్ జిల్లా: దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్స్, లాప్‌టాప్‌లు, డైసీ ప్లేయర్స్, 4జీ స్మార్ట్ ఫోన్లు, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, చంక కర్రలు, వాకింగ్ స్టిక్స్ తదితర పరికరాలను పంపిణీ చేయనున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగులు అండ్ వయోవృద్ధుల శాఖ జిల్లా అధికారి అక్కేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ నెల 13 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. సమాచారం కోసం ఫోన్: 91332 31196.

30వ రోజుకు హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర



పాదయాత్రలో దివ్యాంగుడితో మాట్లాడుతున్న నందికంటి శ్రీధర్

మల్కాజిగిరి: హాథ్ సేథ్ జోడో పాదయాత్రలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ చేపట్టిన పాదయాత్ర బుధవారం 30వ రోజుకు చేరింది. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ లెప్రసీ కాలనీ, ఉప్పరిగూడ, సంజయ్‌నగర్ కాలనీ, తాళ్లబస్తీలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.500లకే గ్యాస్‌సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షలు, 80 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. వెంకటేష్‌యాదవ్, ఉమేష్‌సింగ్, శ్రీనివాస్‌గౌడ్, బి.కె.శ్రీను, గుత్తి రాంచందర్, సూర్యప్రకాష్, వేణు, ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



మధు(ఫైల్)

మేడ్చల్‌రూరల్: ఇంట్లో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ మురళీధర్ వివరాల ప్రకారం పట్టణంలోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో నివాసం ఉండే తన్నీరు మధు(31) ఇంట్లో భార్యతో గొడవపడి ఈ నెల 4వ తేదీన ఇంటి నుంచి వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడం, మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్ ఉండటం, ఆచూకీ లభ్యం కాకపోవడంతో అతడి భార్య మంజు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి రవికిరణ్‌తో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో పీఎస్‌ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటరు ఎపిక్ కార్డుల జారీ, బూత్ లెవెల్ అధికారుల నియామకం వంటి చర్యలు చేపట్టినట్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఒకే ఓటరు ఫొటోలు, వివరాలు రెండు మార్లు ప్రచురించిన వాటిని పరిశీలించి తొలిగిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా డాక్యుమెంట్లు అన్నీ ఉన్నాయో లేదో పరిశీలించి, ఏమాత్రం లోపాలకు తావులేకండా అప్‌డేట్ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్ల తుది జాబితాను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, కీసర ఆర్డీవో రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో అత్యధిక మంత్రి పదవులు ఓబీసీలకే..

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు హనుమాన్



ఘట్‌కేసర్‌లో ఇంటింటికీ ఓబీసీ ప్రచారం చేస్తున్న హనుమాన్, సాయికుమార్

ఘట్‌కేసర్: కేంద్రంలో అత్యధిక మంత్రి పదవులు ఓబీసీలకే కేటాయించిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికే దక్కిందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు విప్పర్ల హనుమాన్ అన్నారు. మున్సిపాలిటీలోని 14, 15 వార్డులో ఓబీసీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన పల్లెపల్లెకు ఓబీసీ–ఇంటింటికీ బీజేపీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, సబ్బండ వర్గాల ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ అమలు చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర నేత ఆంజనేయులుగౌడ్, ఓబీసీ మోర్చ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మన్నెం నందు, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షుడు విక్రాంత్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు నరేశ్‌ముదిరాజ్, పవన్, ఆంజనేయులు, రాములు, శివ, అనిల్, వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపాలంటూ ధర్నా



కీసర: నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలోని పీఎంఆర్ రెసిడెన్షియల్ కాలనీలోని అన్నపూర్ణ నిలయంపై 5జీ సెల్ టవర్ నిర్మాణం కోసం చేపడుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు, స్థానిక బీఆర్‌ఎస్ నేత గూడురు ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బీఆర్‌ఎస్ నేత గూడురు ఆంజనేయులుగౌడ్ తదితరులు మాట్లాడుతూ 5జీ సెల్‌టవర్ ఏర్పాటుతో పీఎంఆర్ రెసిడెన్షికాలనీ, ఎస్‌ఎం హెచ్ కాలనీ, ఉషోదయకాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీల్లోని ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉంటుందని అన్నారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసేలా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్, కలెక్టరేట్, విద్యుత్ ఏఈ, డీఈ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు.

సంస్కృతి టౌన్‌షిప్ వద్ద చిరువ్యాపారుల డబ్బాల తొలగింపు



కూల్చివేతల్లో ధ్వంసమైన చిరు వ్యాపారుల డబ్బాలు, కుర్చీలు, టేబుళ్లు

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ వద్ద చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న టీ, టిఫిన్ డబ్బాలను మున్సిపల్ సిబ్బంది బుధవారం తెల్లవారుజామున కూల్చివేశారు. గతంలో మున్సిపల్ పాలకవర్గం చేసిన తీర్మానం ప్రకారమే డబ్బాలను ఏర్పాటు చేసుకున్నామని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించారని బాధితులు ఆరోపించారు. డబ్బాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్టపోయినట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సురేష్‌ను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. టిఫిన్ సెంటర్లతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని, ఇన్ఫోసిస్, రహేజా కంపెనీ ప్రతినిధులు కేటీఆర్‌కు ట్విట్టర్‌లో ఫొటోలు పెట్టడంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డబ్బాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ప్రదేశాలను చూపిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. టౌన్‌షిప్‌లోని మసీదు ప్రాంతంలో డబ్బాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తానని స్థానిక కౌన్సిలర్ హరిప్రసాదరావు బాధితులకు చెప్పారు.

తండ్రి హత్య కేసులో కుమారుడితో పాటు స్నేహితుడి అరెస్టు



పవన్‌కుమార్



కుమారస్వామి

ఉప్పల్: తండ్రి రెండో పెళ్లి చేసుకుని తమను నిర్లక్ష్యం చేస్తున్నాడన్న కసితో సుత్తితో తండ్రి తలపై మోది దారుణంగా హత్య చేసిన ఘటనలో కుమారుడితో పాటు అతడికి సహకరించిన స్నేహితుడిని ఉప్పల్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. తండ్రి రెండో పెళ్లి చేసుకుని ఇంట్లో డబ్బులు ఇవ్వకుండా తమను నిర్లక్ష్యం చేస్తున్నాడన్న కోపంతో ఈ నెల 10వ తేదీన రామంతాపూర్ శ్రీనివాసపురం శ్రీరామ అపార్టుమెంట్‌లో తండ్రి సద్వాలా పాండు సాగర్(55)ను పెద్ద కుమారుడు సద్వాలా పవన్ కుమార్ సుత్తితో మోది దారుణంగా హత్య చేసిన విషయం విధితమే. ఈ ఘటనలో సీతాఫల్‌మండి ప్రాంతానికి చెందిన మృతుడి సోదరి వరాల సువర్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న పవన్ కుమార్‌తో పాటు అతడి స్నేహితుడు అన్నారపు కుమార స్వామి(32)ని బుధవారం రామంతాపూర్ విశాల్ మార్టు వద్ద అదుపులోకి తీసుకుని విచారించారు. తండ్రిని హత్య చేసిన కుమారుడు పవన్‌తో పాటు స్నేహితుడు కుమారస్వామి సహకరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యకు ఉపయోగించిన సుత్తి, రెండు సెల్‌ఫోన్లు, ఒక పల్సర్ బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

అల్వాల్: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. హస్మత్‌పేట్‌కు చెందిన నల్లపల్లి చేతన్ (39) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. అతనికి 2011లో వివాహం జరగగా, 2018లో భార్య అతడిని విడిచి వెళ్లిపోయింది. చేతన్ తండ్రి రంగయ్య గత అక్టోబర్‌లో విదేశాలకు వెళ్లి బుధవారం తెల్లవారు జామున ఇంటికి తిరిగి వచ్చాడు. కాలింగ్ బెల్ కొట్టినా ఎంతకూ తలుపులు తెరవకపోవడంతో తమ వద్ద ఉన్న మారు తాళం చెవితో తలుపులు తెరిచి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో కుళ్లిపోయిన స్థితిలో కుమారుడి మృతదేహం కనిపించింది. దీంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు. భార్య ఇళ్లు విడిచి వెళ్లిపోవడం, తల్లి దండ్రులు విదేశాల్లో ఉండడంతో ఒంటరిగా ఉంటున్న చేతన్ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో ఏసీ ఆన్‌లో ఉన్నందున దుర్వాసన బయటికి రాలేదని తెలిసింది. ఆత్మహత్య చేసుకున్నాడా ఇతర కారణాలు ఏవైన ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్కాజిగిరి: మల్కాజిగిరి కేంద్రం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాల నిర్వాహకుడు గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, మహిళలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. డాక్టర్ రేఖారాణి, విజయ భాస్కర్‌రెడ్డి, రమణాచారి, సునీల్‌యాదవ్ ఉన్నారు.

క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్: మరమ్మత్తుల కారణంగా శనివారం వివిధ గ్రామాలలో కరెంట్ సరఫరా ఉండదని ఏఈలు పవన్‌చందు, శిధర్‌రెడ్డి తెలిపారు. గౌడవెల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జ్ఞానాపూర్, బాసిరేగడిలలో అగ్రికల్చర్, డొమిస్టిక్ సర్వీసులకు కరెంట్ ఉండదని తెలిపారు. కిష్టాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా మేడ్చల్ పారిశ్రామికవాడలోని అన్ని పరిశ్రమలకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏఈలు తెలిపారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట



ఎల్‌ఓసి అందజేస్తున్న దృశ్యం

కీసర: బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేదలసంక్షేమానికి పెద్దపీటవేస్తున్నారని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణితాగౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన సునీత అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరడంతో మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ 2 లక్షల ఎల్‌ఓసి చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ బాధితకుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వసుపతిరమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

గడపగడపకు బీజేపీ



మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్: బీజేపీ చేపట్టిన గడపగడపకు కార్యక్రమాన్ని పట్టణ బీజేపీ నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీలో నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలలో బీజేపీ నాయకులు పర్యటించి గడప గడపకు వెళ్లి పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేందాస్, నాయకులు సుధాకర్‌రెడ్డి, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయం

జవహర్‌నగర్: ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను శనివారం రెవెన్యూ సిబ్బందితో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేదిలేదన్నారు. కబ్జాదారులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

ఘట్‌కేసర్‌లో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య



అవుషాపూర్‌లో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కావేరి





నాగారంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి



దమ్మాయిగూడలో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



నాగారంలో..



యాద్గార్‌పల్లిలో..



జవహర్‌నగర్‌లో..



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కొర్రెముల్‌లో
సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్



ఘట్‌కేసర్‌లో సీఐ అశోక్‌రెడ్డి,
డీ.జంగయ్య, సిరాజ్ తదితరులు



నారపల్లిలో ముస్లిం సోదరులకు
శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి





మేడ్చల్: గుండ్లపోచంపల్లి మిని ట్యాంక్ బండ్‌పై లక్షల రూపాయల వ్యయంతో దాతల సహకారంతో గుండ్లపోచంపల్లి గ్రామ పంచాయతీ గా ఉన్న సమయంలో నాటి సర్పంచ్ బేరి ఈశ్వర్ 13 మంది దేశ, రాష్ట్ర నాయకుల శిలా విగ్రహాలను ఏర్పాటు చేశారు. వాటిపై ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి, మంత్రుల వరకు పేర్లు చెక్కించారు. అయితే ఆయన పదవీ కాలం ముగియడం, ప్రత్యేకాధికారుల పాలన రావడం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీగా మారడంతో వాటి గురించి ఎవరూ పట్టించుకోవడం లేద. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు గడిచినా విగ్రహాలళ్ళు గడిచినా నేతల విగ్రహలను మాత్రం ప్రారంభించలేదు. అంబేద్కర్, తెలంగాణ తల్లి, స్వామి వివేకానంద, సి.నారాయణరెడ్డి, జగ్జీవన్‌రాం , ఐలమ్మ, రాణిరుద్రమ దేవి,వంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు.

నేతల భేదాభిప్రాయాలే కారణం

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన అధికార బీఆర్‌ఎస్ పార్టీల మధ్య నెలకొన్న భేధాభిప్రాయాల కారణంగానే జాతి నేతల విగ్రహాలకు ముసుగులు తొలగడంలేదని తెలుస్తోంది.అయితే మున్సిపాలిటీ మారిన తరువాత అధికారంలోకి వచ్చిన పాలకవర్గం మాత్రం ఆ విగ్రహాలను ప్రారంభిస్తే తమకు పేరురాదని వారు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

సత్తా చాటిన విజయరత్న విద్యార్థులు

బోడుప్పల్: జాతీయ, అంతర్జాతీయ స్థాయి 2022–23 సంవత్సరానికి గాను ఒలంపియాడ్ పరీక్షల్లో విజయరత్న విద్యార్థులు సత్తా చాటినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. పీర్జాదిగూడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 152 మంది విద్యార్థులు బంగారు మెడల్స్, 12 మంది విద్యార్థులు డిస్టింక్షన్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు.

గ్రామ దేవతలను పూజిస్తే అన్నీ శుభాలే

మల్లాపూర్: గ్రామ దేవతలను పూజిస్తే అన్నీ శుభాలే కలుగుతాయని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. నాచారం గ్రామ బొడ్రాయి వార్షికోత్సవం వేడుకలకు శనివారం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాగిరి మోహన్‌రెడ్డి , దంతూరి శ్రీనివాస్‌గౌడ్ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్

కుషాయిగూడ: కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్‌గా బి. ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ రాచకొండ సీపీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లును స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ చేయగా స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్‌కుమార్‌ను కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. అలాగే కుషాయిగూడ డీఐగా విధులు నిర్వహిస్తున్న పి.గురువారెడ్డిని స్పెషల్‌బ్రాంచ్‌కు బదిలీ చేయగా అతడి స్థానంలో ఎవరినీ నియమించలేదు.

అవార్డులు రావడం సంతోషంగా ఉంది

మల్లాపూర్: 7వ గార్డెన్ ఫెస్టివల్, మొదటి అర్బన్ ఫార్మింగ్ 2023 ఫెస్టివల్‌లో మల్లాపూర్ డివిజన్ లోని ఎలిఫెంట్ సర్కిల్, హిందూ శ్మశాన వాటికకు రెండు అవార్డులు దక్కయి.ఈ అవార్డును ఈస్ట్ జోనల్ కమీషనర్ పంకజ మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... మల్లాపూర్‌కు రెండు అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు.

ధాన్యం సేకరణకు సర్వం సిద్ధం

- 26 నుంచి సేకరణ
- ధాన్యం కొనుగోళ్లకు 11 కేంద్రాలు ఏర్పాటు



సాక్షి, మేడ్చల్ జిల్లా: యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యామంతా కొనుగోలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ నెల 26 నుంచి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది. జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ ఆదేశాల మేరకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

పెరిగిన వరి సాగు

జిల్లాలో యాసంగి సీజన్‌లో సాధారణ వరిపంట సాగు విస్తీర్ణం 10,454 ఎకరాలు కాగా, రైతులు మాత్రం 13,015 ఎకరాల్లో వరి పంట వేశారు. దీంతో వరి పంట దిగుబడి 33 వేల మెట్రిక్ టన్నులు రాగలదని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవటంతో పాటు పండించిన వరి ధాన్యానికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ధాన్యం సేకరణలో భాగంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించారు. టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, కాంటాలు, తేమ యంత్రాలు, గన్నీ బ్యాగులతో సహా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో గొదాముల్లోకి తరలించేందుకు రవాణా సౌకర్యాన్ని కల్పించారు. ఎండలు మండుతుండటంతో ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాగునీటి వసతితో పాటు షామియానాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని 11 ధాన్యం సేకరణ కేంద్రాల్లో 7.50 లక్షల గన్నీ బ్యాగులు అవసరమని జిల్లా పౌరసరఫరాల శాఖ అంచనా వేసినా అదనంగా 1.30 లక్షల గన్నీ బ్యాగులను రైతులకు అందుబాటులో ఉంచారు.

ధాన్యం సేకరణ కేంద్రాలివే..

జిల్లాలో 11 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేయాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. ప్రతాపసింగారం, ఏదులాబాద్, మాదారం (ఘట్కేసర్ మండలం), కేశవరం,లక్ష్మాపూర్, ఉద్దమర్రి(మూడు చింతలపల్లి మండలం), మేడ్చల్ ,డబుల్‌పూరా, పూడూరు(మేడ్చల్ మండలం), శామీర్పేట్, కీసర మండల కేంద్రాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికార యంత్రాంగం పేర్కొంది.

యాసంగి ధాన్యమంతా కొంటాం

రైతులు పండించిన వరి ధాన్యాన్ని 11 కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో సేకరించేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ మేరకు సంబంధిత అధికారులు, రైతు ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాం. ఈ నెల 26 నుంచి ఘట్కేసర్ మండలంలోని ఏదులాబాద్, ప్రతాపసింగారం, మాదారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను లాంఛనంగా ప్రారంభిస్తాం.

– రాజేందర్,
మేనేజర్ -జిల్లా పౌరసరఫరాల శాఖ

మేడ్చల్ రూరల్: ఉదయం నుండి ఎండ, ఉక్కపోత.. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం... ఈదురుగాలులు, చిరు జల్లులతో ప్రారంభం వర్షం క్షణాల్లో వడగళ్ల వర్షంగా మారింది. కొంతసేపటికే భారీ వర్షం... అరగంట పాటు కురిసిన వర్షం శాంతించడంతో మళ్లీ సూర్యుడు దర్శనమివ్వడంతో ఎండ వచ్చేసింది. వర్షం తగ్గిపోయింది అనుకునే లోపు మళ్లీ ఈదురు గాలులతో భారీ వర్షం ఇలా కాసేపు ఎండా... కాసేపు వర్షం వీటికి తోడు ఈదురు గాలులు మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో కనిపించాయి. మండలంలోని పూడూర్, మునీరాబాద్, రాజబోల్లారం,ఘనాపూర్, తదితర గ్రామాల్లో శనివారం సుమారు గంట వర్షం కురియడంతో రోడ్లపై వరద నీరు ప్రవహించింది.

ఘట్‌కేసర్: ఎదులాబాద్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అనారోగ్యంతో బాధపతున్నారని తెలుసుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడిని స్కూల్‌కు తీసుకెళ్లి వైద్యం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహారంతో కూడిన భోజనం లభించకపోవడంతోనే అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎం మాధవి, హరినాథ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.